### ఎర్త్ సైన్స్ సైంటిస్ట్

బెస్ట్ ఎర్త్ సైంటిస్ట్ జాబితా 'రీసెర్చ్.కామ్' నాలుగో ఎడిషన్ మే 20న విడుదలైంది. దీనిలో హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్, ఆంధ్ర యూనివర్సిటీ ఎర్త్ సైన్స్ మాజీ విభాగాధిపతి ప్రొ. ఎన్ సుబ్బారావు దేశంలో 44వ ర్యాంక్, ప్రపంచ వ్యాప్తంగా 6329వ ర్యాంక్‌లో నిలిచారు. ఆయన ఇప్పటివరకు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో 130కి పైగా పరిశోధన పత్రాలను ప్రచురించారు. దేశంలో టీఎన్ సింగ్ మొదటి ర్యాంక్ (ప్రపంచంలో 992), మన్మోహన్ సరిన్ 2 (1006), ఏఎల్ రామ్‌నాథన్ 3 (1743), అశోక్ కే సింఘ్వీ 4 (1861), రాజీవ్ సిన్హా 5వ (2089) ర్యాంకుల్లో ఉన్నారు.

# సంకోచం వీడండి.. సరైన కాలేజీ ఎంచుకోండి!

**తెలంగాణ EAPCET 2025 ఫలితాలు విడుదలయ్యాయి. కౌన్సెలింగ్ మొదలు కానుంది. ఈ దశలో వేలాది మంది విద్యార్థులు ఏ నిర్ణయం తీసుకోవాలనే సందిగ్ధంలో ఉంటారు. ఫలితాలు చేతిలో ఉన్నా అధికారిక కౌన్సెలింగ్ ప్రక్రియ మాత్రం ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. మరికొంతమంది ఇతర ప్రవేశ పరీక్షల ద్వారా సీటు పొందాలా లేక EAPCET కౌన్సెలింగ్ మొదలయ్యేవరకు ఆగాలా అని ఆలోచిస్తుంటారు. ఈ కీలక సమయంలో గత సంవత్సరాల ట్రెండ్స్, కాలేజీల వారీగా కటాఫ్స్, కేటగిరీ ఆధారిత ర్యాంకులను పరిశీలిస్తే ముఖ్యమైన సమాచారం లభిస్తుంది. ముందస్తు ప్రణాళిక ద్వారా విద్యార్థులు కౌన్సెలింగ్ ప్రారంభమైన వెంటనే తెలివిగా, సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశాన్ని పొందగలరు.**



## కౌన్సెలింగ్

- ఈ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (TSCHE) పర్యవేక్షిస్తుంది. రాష్ట్రంలోని ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో చేరేవారికి కౌన్సెలింగ్ ఉంటుంది. కౌన్సెలింగ్‌లో అనేక దశలుంటాయి.
- ప్రధాన కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేస్తారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్, ర్యాంక్, మొబైల్ నంబర్ వంటి వివరాలను నమోదు చేసి, కౌన్సెలింగ్ ఫీజు చెల్లించాలి. సర్టిఫికెట్ వెరిఫికేషన్ రాష్ట్రంలో పలు చోట్ల జరుగుతుంది. మీకు తగిన సెంటర్లో, మీకు తగిన టైంకి వెరిఫికేషన్ కోసం నిర్దిష్ట హెల్ప్‌లైన్ సెంటర్లకు అటెండ్ అవ్వండి.
- సాధారణంగా EAPCET హాల్‌టికెట్, ర్యాంక్ కార్డు, 10వ తరగతి, ఇంటర్ మార్కుల మెమోలు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, క్యాస్ట్, ఆధార్ కార్డు కావాలి. అలాగే అవసరమైన వారికి క్యాటగిరీ సర్టిఫికెట్, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, EWS, స్పెషల్ క్యాటగిరీ సర్టిఫికెట్లు వంటివి అవసరం. ఆదాయంతో సంబంధమున్న సర్టిఫికెట్లు 2025, ఏప్రిల్ తరువాత అడిగే అవకాశం ఉంది.
- విద్యార్థులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమకు ఇష్టమైన కాలేజీలు, బ్రాంచీలను ప్రిఫరెన్స్ ఆర్డర్ వెబ్ కౌన్సెలింగ్‌లో ఎంచుకోవచ్చు. విద్యార్థులు ఎక్కువ ఆప్షన్స్, సరైన ఆర్డర్‌లో పెట్టుకోవాలి.
- ఫస్ట్ అలాట్‌మెంట్ తరువాత ఫీ పేమెంట్ ఉంటుంది. రెండు లేదా మూడు రౌండ్ల అలాట్‌మెంట్ ఉంటుంది. అలాగే కాలేజీ రిపోర్టింగ్ చేయాలి.
- అలాట్‌మెంట్ రౌండ్లు అయిపోయిన తరువాత, స్పాట్ రౌండ్ ఉంటుంది. దీని గురించి కాలేజీ వారు వారి వెబ్‌సైట్‌లో ఉంచే అవకాశం ఉంది.
- కౌన్సెలింగ్ ప్రాసెస్ విడుదలైన తరువాత డేట్లు, కౌన్సెలింగ్ దశల గురించి జాగ్రత్తగా చదవాలి.

**సమయం కీలకం**

- కౌన్సెలింగ్ ప్రారంభమైన తర్వాత ప్రతి దశ సర్టిఫికెట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్లు, సీటు కేటాయింపులు వేగంగా జరిగిపోతాయి. ముందుగానే ప్రణాళిక చేసుకున్న విద్యార్థులు ఒత్తిడిలో తడబడకుండా సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు.
- ర్యాంక్ ఆధారంగా గతేడాది అలాట్‌మెంట్‌ను బట్టి కాలేజీ ప్రిడిక్టర్ టూల్స్ ఉపయోగించి ఎక్కడ సీటు వచ్చే అవకాశం ఉందో తెలుసుకొని, నచ్చిన కాలేజీలు పరిశీలించడానికి ఇది సరైన సమయం. ప్లేస్‌మెంట్ రికార్డులు, అధ్యాపక బలాలు, మౌలిక సదుపాయాలు, లొకేషన్, హాస్టల్ ఫెసిలిటీస్, స్టూడెంట్ రివ్యూ మొదలైన అంశాలపై పరిశోధన చేయాలి. EAPCETతో తమకు ఉన్న ఇతర అవకాశాలతో పోల్చి ప్రామాణికంగా విశ్లేషించాలి. ఫీజు చెల్లించే ముందు ఏ ఆఫర్‌లో కొనసాగాలో నిశితంగా నిర్ణయించుకోవడం వల్ల తరువాత బాధపడరు. రీసెర్చ్ వల్ల మీ అభిప్రాయం మీకు ఉంటుంది.
- ఈ సమయాన్ని తెలివిగా వినియోగించుకుంటే ఇన్ఫర్మేషన్ సేకరించడం, ప్రిఫరెన్స్ జాబితా తయారు చేయడం, ఇతర పరీక్షల ఫలితాలపై దృష్టిపెట్టి విశ్లేషించడం ద్వారా కౌన్సెలింగ్ సమయంలో సంతృప్తికరమైన, గట్టి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది.
- 2024 మొదటి, చివరి ఫేజ్ ర్యాంక్ లిస్ట్ వెబ్‌సైట్ https://tgeapcet.nic.in/లో ఉంది. ఇందులో లొకేషన్ లేదా కాలేజీ, బ్రాంచి, క్యాటగిరీని బట్టి ర్యాంక్‌ను చూడవచ్చు. బాలురు, బాలికలకు సెపరేట్ ఉంటుంది.
- దీన్ని అనలైజ్ చేయడం వల్ల విద్యార్థులు ఏ కాలేజీలు, బ్రాంచీల పట్ల మక్కువ చూపుతున్నారో తెలుస్తుంది. టాప్ బ్రాంచి కోసం తరువాతి టైర్ కాలేజీలకు ఎక్కడ మారుతున్నారో తెలుస్తుంది. అలాగే ఇంకో ఇంట్రెస్టింగ్ అబ్జర్వేషన్ చేయవచ్చు. అదేంటంటే ర్యాంక్‌ను బట్టి ఎలాంటి కాంపిటీటివ్ లెవల్ విద్యార్థులు ఉంటారో అంచనా వేయవచ్చు. గ్రోత్‌కి కాలేజీ, చుట్టూ ఉన్న విద్యార్థుల కాంపిటీటివ్ స్పిరిట్ రెండూ అవసరమే.
- కౌన్సెలింగ్ సమయంలో కాలేజీలు, బ్రాంచీల మధ్య నిర్ణయం తీసుకోవాలి. విద్యార్థులు ర్యాంక్, కాలేజీ ప్రతిష్ఠతో పాటు దీర్ఘకాలిక కెరీర్ ఆసక్తులు, లెర్నింగ్ ఎన్విరాన్‌మెంట్, పర్సనల్ ప్రిఫరెన్సెస్, ప్లేస్‌మెంట్ వంటి వాటిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి.
- కొందరు మంచి ర్యాంకు వచ్చినా ఇంటికి దగ్గరగా ఉండే కాలేజీకి వెళ్లాలని ఆలోచిస్తారు. మరికొందరు కావాల్సిన బ్రాంచి కోసం లో టైర్ కాలేజీలో చేరాలనుకుంటారు. ఇంకొందరు తరువాతి ర్యాంక్ బ్రాంచి అయినా మంచి ప్లేస్‌మెంట్ అవకాశాలు ఉంటాయని టాప్ టైర్‌ని ఎంచుకుంటారు. బ్రాంచ్ vs కాలేజీ ఏది ముఖ్యమైంది?
- దీనికి ఒక సింగిల్ ఆన్సర్ ఉండదు. ఇది విద్యార్థులకు ఏమి కావాలన్న క్లారిటీ, ప్రిఫరెన్స్‌ను బట్టి ఉంటుంది. కెరీర్ కౌన్సెలర్‌తో డిస్కస్ చేసి నిర్ణయం తీసుకోవాలి.
- మీ నిర్ణయం జాగ్రత్తగా తీసుకొని మంచి ఇంజినీరింగ్ విద్యను పొందండి

**తెలంగాణలోని టాప్ కాలేజీలు - ఫీజు వివరాలు**

- జూలై 1న కౌన్సెలింగ్ గైడ్‌లైన్స్ విడుదలయ్యే అవకాశం ఉంది. కాలేజీ ఫీజుల్లో మార్పులు అప్పటి వరకు తెలిసే అవకాశం ఉంది.
- అఫీషియల్ వెబ్‌సైట్ 2024కు సంబంధించిన ఫస్ట్, సెకండ్, చివరి ఫేజ్‌లో ర్యాంకులున్నాయి. కింది టేబుల్‌లో గతేడాది 5000 కంటే తక్కువ క్లోజింగ్ ర్యాంక్ ఉన్న కాలేజీల వివరాలున్నాయి. ఇవి కేవలం కంప్యూటర్స్‌కి సంబంధించిన కోర్సులు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ గురించి ఉన్నాయి. ఇది కేవలం విద్యార్థులు సెలక్షన్ అండ్ ప్రిఫరెన్స్‌లను చూపిస్తుంది. దీన్ని కాలేజీల ర్యాంకింగ్ లాగా చూడకూడదు.
- విద్యార్థులకు పూర్తి అవగాహన కోసం మొదటి రౌండ్‌తో సహా అంతకుముందు సంవత్సరం డేటాను కూడా చూసుకుంటే బెటర్ ఇన్ఫర్మేషన్ వస్తుంది. అలాగే అనుకున్న కాలేజీ వెబ్‌సైట్‌లో కూడా గడిచిన సంవత్సరాల ర్యాంకింగ్ వివరాలు ఉంటాయి.
- విద్యార్థులు కాలేజీ ఎంపికల్లో ప్లేస్‌మెంట్స్ చూస్తారు. కచ్చితంగా చూడాలి. హయ్యెస్ట్ పే గురించి ఎక్కువగా అందరూ మాట్లాడతారు. ఇక్కడ యావరేజ్ లేదా మీడియం సాలరీ మీద దృష్టి పెట్టాలి. అలాగే ప్లేస్‌మెంట్స్‌కు ఎన్ని కంపెనీలు వచ్చాయి. ఎలాంటి కంపెనీలు వచ్చాయన్నది కూడా చూసుకోవాలి.

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 73866 60269
www.gyanville.in
IITJEE | CLAT | IIM IPM



| Institute Name | Branch Name | OC BOYS | Tuition Fee |
|---|---|---|---|
| JNTUH | CSE | 1968 | 50000 |
| V N R VIGNANA JYOTHI | CSE | 2580 | 135000 |
| JNTUH | CSE (AI AND ML) | 2597 | 100000 |
| CBIT | CSE | 2912 | 140000 |
| V N R VIGNANA JYOTHI | CSE (AI AND ML) | 2944 | 135000 |
| VASAVI COLLEGE | CSE (AI AND ML) | 3359 | 140000 |
| VASAVI COLLEGE | CSE | 3574 | 140000 |
| CBIT | CSE (AI AND ML) | 3607 | 140000 |
| CBIT | AI AND DS | 3747 | 140000 |
| O U COLLEGE OF ENGG | CSE | 3761 | 50000 |
| JNTUH | CSE (CYBER SECURITY) | 4091 | 100000 |
| V N R VIGNANA JYOTHI TECH | CSE (DATA SCIENCE) | 4140 | 135000 |
| V N R VIGNANA JYOTHI | AI AND DATA SCIENCE | 4181 | 135000 |

Scan Here for Your Predicted College List
Just enter your details and explore your college options!
(ర్యాంకు, ఇతర వివరాలతో మీకు ఏ కాలేజీలో సీటు వస్తుందో తెలుసుకోవడం కోసం పక్కన ఇచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. ఇది విద్యార్థుల అవగాహన కోసమే మాత్రమే)

| Institute Name | Branch Name | OC GIRLS | Tuition Fee |
|---|---|---|---|
| JNTUH | CSE | 2080 | 50000 |
| V N R VIGNANA JYOTHI | CSE | 2580 | 135000 |
| JNTUH | CSE (AI & ML ) | 2597 | 100000 |
| CBIT | CSE | 3067 | 140000 |
| V N R VIGNANA JYOTHI | CSE (AI &ML) | 3295 | 135000 |
| VASAVI COLLEGE | CSE | 3574 | 140000 |
| CBIT | CSE (AI &ML) | 3615 | 140000 |
| VASAVI COLLEGE | CSE (AI &ML) | 3644 | 140000 |
| V N R VIGNANA JYOTHI | CSE (DATA SCIENCE) | 4140 | 135000 |
| V N R VIGNANA JYOTHI | CSE (CYBER SECURITY) | 4456 | 135000 |